పెద్దేముల్‌మండలంలోని గాజీపూర్‌లో..

దోమ మండలంలోని కిష్టాపూర్‌లో..

ధారూరు మండలంలోని గడ్డమీది గంగారంలో..

కాసాని గెలుపు ఖాయం

- జోరుగా బీఆర్ఎస్ ప్రచారం
- చేవెళ్ల గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే..

పరిగి, మే 6: బడుగు, బలహీనవర్గాలన్నీ ఏకమై బీఆర్ఎస్ అభ్యర్థి, బడుగు వర్గాల గొంతుక కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని పరిగి మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు మేడిద రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం పరిగి మండలం నస్కల్ గ్రామంలో ఉపాధిహామీ పనులు చేపడుతున్న స్థలంలో కూలీలను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల జనరల్ స్థానంలో బీసీ అభ్యర్థికి పార్టీ టికెట్ ఇచ్చారని, బీసీలను గుర్తించిన పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలందరూ ఏకమై కాసానిని గెలిపించాల్సిందిగా కోరారు. తద్వారా బీసీ గొంతు పార్లమెంటులో వినిపించేందుకు అవకాశం ఇవ్వాలన్నారు.

తాండూరు: చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్,

చౌడాపూర్ మండలం లింగంపల్లిలో..

పెద్దేముల్ మండల పరిధిలోని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. మహిళ నేతలు గడపడగపకూ తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటు కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ 'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తల్లి ప్రమోదిని, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దీప మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో తాండూరు నియోజకవర్గంలో అభివృద్ధికి రూ.1672.49 కోట్లు, ప్రజా సంక్షేమ పథకాలకు రూ.1648.12 కోట్లు తెచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. కాంగ్రెస్, బీజేపీని నమ్మరాదని సూచించారు. బీఆర్ఎస్ తోనే ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు.

పూడూరు: కారు గురుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ నాయకులు పాండు, రాములు, కృష్ణ తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండల పరిధిలోని చింతల్‌పల్లిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద



ధారూరు మండలంలోని మోమిన్‌కలాన్‌లో..

ర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటి అమలును పట్టించుకోవడం లేదన్నారు. కాసానిని భారీ మెజారిటీతో గెలిపించి ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కు, బీజేపీలకు సరైన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పెద్దేముల్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముమ్మరంగా చేవేళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని గాజీపూర్‌లో మాజీ సర్పంచ్ తలారి వీరప్ప, టి.శ్రీనివాస్ రెడ్డి, కందనెల్లి తండాలో సాగర్, తింసాన్‌పల్లిలో మాధవ రెడ్డి, సత్యవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో దొంగ హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. నిరుపేద ప్రజలను నిండా ముంచిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. చేవేళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ముస్తఫా, లాలూయాదవ్, అంజి యాదవ్, స్వరూపా బాయి, నాందేవ్, రెడ్యా నాయక్, చంద్రప్ప, దుబాయ్ రమేశ్, కార్తీక్, అశోక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధారూరు: చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగుర వేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సోమవారం మండల పరిధిలోని గడ్డమీది గంగారం, మోమిన్ కలాన్, మోమిన్‌ఖుర్దు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డిపై నమ్మకం పోయిందని, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రాములు, వెంకట్ రాంరెడ్డి, దేవేందర్, చంద్రయ్య, మునిరొద్దీన్, రాజుగుప్త, వెంకటయ్య, విజయ్‌కుమార్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

దోమ : కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని కిష్టాపూర్‌లో దోమ మండల ప్రచార కార్యదర్శి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. గొడుగోనిపల్లిలో మాజీ సర్పంచ్ నర్సింహులు, బొంపల్లిలో ఎంపీటీసీ రాములు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖమ్మంనాచారం, బ్రాహ్మణపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఈవీఎంలతో కారు గుర్తును సూచిస్తూ ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, కార్యకర్తలు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పరిగి: నస్కల్‌లో ఉపాధిహామీ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతున్న మేడిద రాజేందర్



తాండూరు : బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేయాల్సిందిగా కోరుతున్న నేతలు



తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలో..



దోమ మండలంలోని గొడుగోనిపల్లిలో..



కులకచర్ల మండల కేంద్రంలో..

కులకచర్ల: మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పాల మహిపాల్‌రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సున్నల తిరుపతయ్యల ఆధ్వర్యంలో ప్రచారం పెద్ద ఎత్తున చేశారు. మండల పరిధిలోని అంతారం గ్రామంలో ఉపాధిహామీ కూలీల దగ్గరకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు బోయిని మొగులయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వ హించారు. కులకచర్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జెట్టి గాళ్ల వెంకటయ్య, లక్ష్మయ్య, రుక్మద్దీన్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కాసానికి మరికల్‌లో గ్రామ గంగపుత్ర సంఘం ఆధర్యంలో మద్దతు ప్రకటించారు. గ్రామ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పోమాల యాదయ్య, మాజీ సర్పంచ్ పాండురంగయ్య, సంఘం కార్యదర్శి వెంకటస్వామి,మాజీ వార్డు సభ్యులు, పాలక వర్గ సభ్యులతో మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఇన్‌చార్జి శ్రీకాంత్, గంగపుత్ర సంఘం నియోజవర్గం నాయకులు నర్సింహులు, ముదిరాజ్ సంఘం నియోజక వర్గం నాయకులు భానుప్రకాశ్ ముదిరాజ తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్: మండల కేంద్రంలో కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్, మైనార్టీ యువనాయకులు తాహెర్ బాండ్, నాయకులు లక్ష్మణ్, నర్సింహులు, సునీల్ తదితరులు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటి తిరిగి ప్రచారం నిర్వహిస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేయాలని పేర్కొన్నారు.

నవాబుపేట: బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందాడ నాగిరెడ్డి కోరారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సోమవారం సాయంత్రం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నవాబుపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి కాసానికి గెలిపించాలని అభ్యర్థించారు. గత పదేండ్లలో కేసీఆర్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, ప్రశాంత్, ఖదీర్, పురుషోత్తం చారి, మహేశ్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

నవాబుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కులకచర్ల మండలంలోని కామునిపల్లిలో..

కులకచర్ల మండలంలోని అంతారంలో ...

పూడూరు మండలంలోని చింతల్‌పల్లిలో..

నేత్రపర్వంగా లంకాదహనం..

తాండూరు, మే 6: తాండూరు పట్టణంలోని శ్రీభావిగి భద్రేశ్వరస్వామి జాతర మహోత్సవాల్లో రెండో ప్రధాన ఘట్టమైన లంకాదహన కార్యక్రమం ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాముదాక కనుల పండువగా జరిగింది. లంకాదహన కార్యక్రమం సందర్భంగా ఆలయంలో భద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని తరించారు. రాత్రి 11 గంటల సమయంలో భద్రేశ్వర దేవస్థానం నుంచి లంకాదహన స్థలమైన బస్వన్న కట్ట వరకు భక్తులు దివిటీలు చేత పట్టుకుని చక్కటి భజన సంకీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో స్వామి వారి పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు.

కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి : ఆటోడ్రైవర్స్ యూనియన్

వికారాబాద్, మే 6 : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికుల కుటుంబాలను బజారు పాలు చేసిన కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (బీఆర్‌టీయూ అనుబంధం) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టైగర్ భూమోలళ్ల కృష్ణయ్య పిలుపునిచ్చారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని ఆటో యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థుల్ని ఓడించాలని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందామని కోరారు. ఆటో కార్మికులందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. అమలు కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచినా ఒక్క హామీని నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో వికారాబాద్ ఆటో యూనియన్ పట్టణ నాయకులు మహిపాల్ రెడ్డి, మార్బుల్, మాణిక్యం, వెంకటయ్య, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మాదిగలను వంచించిన కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి

పెద్దేముల్, మే 6 : మాదిగలను అన్ని రకాలుగా వంచించిన కాంగ్రెస్‌ను బొందపెట్టాలని, జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఎంఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బండమీదిపల్లి, నాగులపల్లి గ్రామాల్లో చేవేళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజలు ఎవ్వరూ కూడా మర్చిపోలేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు గోపాల్, ఉమాశంకర్, అశోక్, రవీందర్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాద సభ

కులకచర్ల, మే 6 : కులకచర్లలో మంగళ వారం బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాద సభను నిర్వహిస్తున్నట్లు చౌడాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్తినేని సుధా కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం 11గంటల కులకచర్ల మండల కేంద్రంలోని పీవీఆర్ గార్డెన్‌లో సమావేశం నిర్వహి స్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

దోమ, మే 6 : మండల కేంద్రానికి చెందిన తూర్పు శివకుమార్ ఆదివారం రాత్రి మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన కేశముల బసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి అందుబాటులో లేకపోవడంతో తన అనుచరులతో మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున అందజేయించారు.

బీజేపీని గెలిపిస్తే దళితులకు అన్యాయం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

బషీరాబాద్, మే 6 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అధికారం ఇస్తే దళితులు, గిరిజనులకు తీవ్ర నష్టం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రెడ్డిఘణాపూర్, మంతట్టి, కంసాన్‌పల్లి, పర్వత్‌పల్లి, మర్పల్లి, నీళ్లపల్లి, జలాల్‌పూర్ తదితర గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించి, విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, నాయకులు బుయ్యని సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ రాకేశ్ మహారాజ్, వెంకటేశ్ మహారాజ్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగొద్దు : కలెక్టర్

వికారాబాద్, మే 6 : రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం పౌర సరఫరాల శాఖ అధికారులు, తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన టెలి కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసేందుకు ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. అక్కడికి వెళ్లిన ధాన్యాన్ని అన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు మద్దతు ధర వచ్చేలా చూడాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, డీఆర్‌డీవో శ్రీనివాస్, డీఎస్‌వో రాజేశ్వర్, సివిల్ సప్లయ్ డీఎం సుగుణాబాయి, డీసీవో ఈశ్వరయ్య, పాండురంగం, తహసీల్దార్ పాల్గొన్నారు.

అధికారులను ఇబ్బంది పెడితే చర్యలు : ఎస్పీ

వికారాబాద్, మే 6 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్, పోలీస్ అధికారులను ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. సోమవారం ఎస్పీ జిల్లాలోని పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు సమీపిస్తుండడంతో పోలీసు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పూర్తి సమాచారం ఉండాలన్నారు. సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ టీవీల ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోలింగ్ రోజు ఎవరైన విధుల్లో ఉన్న అధికారులకు ఇబ్బంది కలిగిస్తే ఫొటోలు, వీడియోలు చిత్రీకరించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

వికారాబాద్, మే 6 : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి ఎంఏ సత్తార్ తెలిపారు. ఈ నెల 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో దివ్యాంగులు, మహిళా సమాఖ్య సభ్యులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు డీఆర్‌డీవో ఆధ్వర్యంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కును వంద శాతం వినియోగించు కొనేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జ్యోతీ పద్మ, డీపీఎం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు పరిశీలన

ధారూరు, మే 6: పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ధారూరు మండల పరిధిలోని సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. సోమవారం మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలు కేరెళ్లి, ధారూరు తదితర కేంద్రాలను సీఐ రామకృష్ణ, ఎస్ఐ వేణుగోపాల్ రెడ్డి సిబ్బందితో కలిసి పరిశీలించారు.

బొంరాస్‌పేట మండలంలో..

బొంరాస్‌పేట, మే 6 : మండలంలోని రేగడిమైలారం ఉన్నత పాఠశాలలోని నాలుగు పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో శ్రీదేవి సోమవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, ర్యాంపు తదితర సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ఆమె పరిశీలించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవో సూచించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి నాగరాజు, అంగన్‌వాడీ టీచర్లు వెంకటమ్మ, స్వరూప పాల్గొన్నారు.

'మన్నె'కు మద్దతుగా ప్రచారం



కొడంగల్ నియోజకవర్గం హస్నాబాద్‌లో..

కొడంగల్: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించుకుందామని మండల కోఆప్షన్ సభ్యుడు ముక్తార్ కోరారు. సోమవారం మండల పరిధిలోని హస్నాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సూచనల మేరకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత పదేండ్ల కేసీఆర్ పాలనలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే అన్నింటా కరువును అనుభవిస్తున్నామని, ఇదే పరిస్థితి నెలకొంటే ఐదేండ్లు బతకు భారంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్దిలింగప్పతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బొంరాస్‌పేట తుంకిమెట్లలో

బొంరాస్‌పేట, మే 6 : తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మహేందర్ సాగర్ అన్నారు. బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా సోమవారం బొంరాస్‌పేటలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు ఖాజా మైనుద్దీన్, పార్టీ నాయకులు లచ్చప్ప, సుభాష్‌రావు, అంజిలయ్య, రామకృష్ణగౌడ్, నిరంజన్, జగన్ యాదవ్ పాల్గొన్నారు. తుంకిమెట్లలో ఎంపీటీసీ తిరుపతయ్య, మండల బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.